క్లుప్తంగా

తైలేరియోసిస్‌తో పశువులకు రక్తహీనత



మాట్లాడుతున్న డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై

చిన్నమండెం: తైలేరియోసిస్‌తో పశువులకు జ్వరాలు, నలత, రక్తహీనత ఏర్పడే ప్రమాదం ఉందని, వ్యాక్సినేషన్ ద్వారానే వాటిని నియంత్రించవచ్చని పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై అన్నారు. చిన్నమండెంలో మంగళవారం ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పశువులకు టీకా వేశారు. అనంతరం గోపాలమిత్ర రామమోహన్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి.మాలకొండయ్య, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్‌భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

4 నుంచి పీర్ల పండగ



పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్లు

వీరబల్లి: మండలంలోని ఈడిగపల్లిలో ఈ నెల 4వ తేదీ నుంచి పీర్ల పండగ నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక సభ్యులు తెలిపారు. ఈ నెల 4న అగ్నిగుండ ప్రవేశం, ఎద్దులతో బండలాగుడు పోటీలు, అదేరోజు రాత్రి కోలాటాలు, చెక్క భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. మొక్కుబడి గల భక్తులు చాందినీ బండ్లు కట్టి బాసికాలతో వస్తారన్నారు. 5న అగ్నిగుండ ప్రవేశంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, 6న వీరబల్లి, ఈడగపల్లి పీర్ల నిమజ్జనం ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారని తెలిపారు.

సుబ్రహ్మణ్య స్వామికి పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

నందలూరు: స్కంద షష్టి సందర్భంగా నందలూరు రైల్వే కేంద్రంలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వెలసిన సుబ్రహ్మణ్య స్వామికి ఆలయ అర్చకులు సరసరా రవి కుమార్‌శర్మ మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. గండికోట చిన్నసుబ్బరాయుడు, రాజేశ్వరి దంపతులు స్వామికి పంచామృతాభిషేకం, అర్చన చేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, గిరీష్‌బాబు, గెలివి శివయ్య, కొట్టే శ్రీహరి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానితులతో ఉపాధ్యాయులు

ఓబులవారిపల్లె: ఓబులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులు రాజు నాయక్, చెంగా శ్రీనివాసులు, వరలక్ష్మీ, రాధికలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో ఐదు సంవత్సరాలు సమర్థవంతంగా పనిచేశామన్నారు. శ్రీహరి, రవికుమార్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బీమా వర్తింప చేయాలి

చిట్వేలి: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలని రైతు నాయకులు మలిశెట్టి జతిన్ విజ్ఞప్తి చేశారు. చిట్వేలిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. నష్టపోయిన పండ్లతోటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసుల తనిఖీలు



తనిఖీలు చేస్తున్న పోలీసులు

పెనగలూరు: మండల కేంద్రం పెనగలూరులో ఎస్‌ఐ రవిప్రకాష్‌రెడ్డి, సిబ్బంది మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు అధిక స్పీడ్‌తో వెళ్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించడం, మద్యం తాగి వాహనాలు నడిపడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రాముడు పాల్గొన్నారు.

అఖిలేష్ యాదవ్ జన్మదినం

సిద్దవటం: సమాజ్‌వాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ జన్మదినం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బరాయుడు ఆధ్వర్యంలో కేక్ కోసి పంచిపెట్టారు. నాగమునెయ్య, రమేష్, పెద్దన్న, నాగేశ్వరయాదవ్, బాల బసిరెడ్డి, సుబ్బరాయుడు, లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

సర్కారు దవాఖానా.. 'పార్కింగ్ కేంద్రమా'

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వాహనాల పార్కింగ్ కేంద్రాన్ని తలపిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రోగులు ఆసుపత్రికి రావడంతో ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉంటుంది.. అలాంటి ఈ ఆసుపత్రిలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలపడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

అడ్డగోలుగా వాహనాలు నిలపడంతో రోగులకు ఇక్కట్లు



ఆసుపత్రి వద్ద పార్కింగ్ చేసిన ఆటోలు



ప్రధాన ద్వారం ఇరువైపులా ద్విచక్రవాహనాలు

రాయచోటి జగదాంబసెంటర్: రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి నిత్యం రోగులు పెద్ద ఎత్తున వస్తుంటారు. వారి కుటుంబీకులు ఆసుపత్రికి వచ్చి పికప్ చేసుకుని వెళ్తుంటారు.. ఇంతటి రద్దీతో ఉన్న ఈ ఆసుపత్రిలో రోగుల కంటే ఎక్కువగా వాహనాలు కనిపిస్తున్నాయి. పలువురు ప్రజలు తమ సొంత పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లే క్రమంలో వాహనాలను ఆసుపత్రి ఆవరణలో ఉంచి వెళ్తున్నారని రోగులు చెబుతున్నారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది వాహనాలు పెట్టేందుకు స్థలం లేకుండా పోతోంది. నడవలేని పరిస్థితుల్లో కుటుంబీకుల సాయంతో ఆసుపత్రికి వచ్చే వారంతా తమ వాహనాలను ఎక్కడో నిలిపి రావాల్సిన పరిస్థితి. ప్రభుత్వాసుపత్రి ప్రధాన ద్వారం వద్దే ఆటోలను విచ్చలవిడిగా ఆపుతున్నారు. ఇంతో రద్దీ ఉన్న ఈ ఆసుపత్రిలో వాచ్‌మెన్ ఉన్నారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంట్రన్స్ బయట కూడా వీధి వ్యాపారులతో రద్దీ ఏర్పడింది. సిబ్బంది, రోగులు, వారి బంధువులు ఆస్పత్రిలోకి లోపలికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.. ఆర్టీసీ బస్టాండు వద్ద వెహికల్ పార్కింగ్ ఏర్పాటుచేసినా చాలామంది ఆస్పత్రిలో ఆపడమేమిటని రోగుల కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు 108 అంబులెన్స్ రాలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. అధికారులు స్పందించి ఆసుపత్రి ఆవరణలో వాహనాలు నిలపకుండా చూడాల్సి ఉంది.

మా వాహనాలు నిలిపేందుకు స్థలం లేదు



ఆసుపత్రి ఆవరణలో విచ్చలవిడిగా వాహనాలను నిలుపుతున్నారు. విధుల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన మాకు వాహనం నిలిపేందుకు స్థలం లేదు. అత్యవసర సమయాలలో ద్విచక్ర వాహనంలో వచ్చి సమయానికి వెళ్లాలంటే వాహనం ఎక్కడ పెట్టాలోనని భయపడుతున్నాం.

– రవికుమార్, డార్క్ రూం అసిస్టెంట్, ప్రభుత్వ ఆస్పత్రి

సిబ్బంది వాహనాలనే అనుమతించాలి



రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది వాహనాలనే ఆసుపత్రి ఆవరణలోకి అనుమతించాలి. ఈ మధ్య కాలంలో ద్విచక్రవాహనాలతోపాటు ఆటోలు, కార్లను ఆసుపత్రి ఆవరణలో పెట్టి వెళ్తున్నారు. గంటో, రెండు గంటలో కాకుండా రోజుల తరబడి పార్కింగ్ చేస్తున్నారు.

– రామాంజులు, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి

త్వరలోనే చర్యలు తీసుకుంటాం



వాహనాల పార్కింగ్ విషయం నా దృష్టికి వచ్చింది. అత్యవసర పనులలో నిమగ్నం కావడంతో గతంలో చర్చించలేదు. సిబ్బందితో చర్చించి వెంటనే చర్యలు తీసుకుంటాం. ఇతర వాహనాలు లోనికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిస్తాం. రోగులకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

– డాక్టర్ డేవిడ్ సుకుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్

6న భగవద్గీత పఠన పోటీలు

సిద్దవటం: తొలి ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని మాధవరం-1 గ్రామంలోని భద్రావతి భావనారాయణస్వామి భగవద్గీత శ్లోక పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు సిద్దవటం ఏఎస్‌ఐ సుబ్బ రామచంద్ర తెలిపారు. విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ భగవద్గీత భక్తి యోగం 12వ అధ్యాయం నుంచి బాల బాలికలకు పఠన పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

భూ వివాదంపై కేసు నమోదు

ఓబులవారిపల్లె: ముక్కావారిపల్లి రెవెన్యూ పరిధిలోని భూమికి సంబంధించిన వివాదంలో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భూ వివాదంతో సీఎం బలిజపల్లి గ్రామానికి చెందిన సాబయ్యగారి హరీష్‌పై కొందరు ఇటీవల దాడి చేయగా రాజంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు మేరకు బస్సుగారి రమాదేవి, స్రవంతి, సతీష్‌లపై కేసు నమోదు చేసి పోలీసులు విచారిస్తున్నారు.

వైద్యం అందించడమే లక్ష్యం

ఓబులవారిపల్లె: గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని వైద్యాధికారులు గురు మహేష్, రాజశేఖర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ముక్కావారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గరు మహేష్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రూపలను సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించాం



గడికోట శ్రీకాంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలుకుతున్న ప్రజలు

సంబేపల్లె: పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాళెంగడ్డ పాపన్నగారిపల్లె హరిజనవాడలో మాజీ జడ్పీటీసీ ఉపేంద్రనాథ్‌రెడ్డి, రమేశ్‌కుమార్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఆనంద్ కుమార్‌రెడ్డిలతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. దళిత ప్రజలు మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎవరి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు అందేవన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతు భరోసా, తదితర పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యకర్తలను పరామర్శ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాళెంగడ్డ పాపన్నగారిపల్లెకు చెందిన సుబ్బరాయుడు, చంద్ర, గాండ్లపల్లెకు చెందిన ప్రసన్నకుమార్‌లను శ్రీకాంత్‌రెడ్డి, పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి.సి. వడ్డెపల్లెలో మాజీ ఎంపిటీసీ శివయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటరమణనాయక్, రామచంద్ర, భద్రయ్య, కిశోర్‌కుమార్ రెడ్డి, జాఫర్‌ఖాన్, నరసింహారెడ్డి, శంకరయ్య నాయుడు, ఆంజనేయులు నాయుడు, జయనారాయణరెడ్డి, అనిల్‌కుమార్, మహేష్, ఆంజనేయులు, బాలు, సుదర్శన్, వెంకటరమణనాయుడు, అరవింద్, తదితరలు పాల్గొన్నారు.

నూలివీడులో..

గాలివీడు: మండలంలోని నూలివీడులో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులను గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. నక్కలవాండ్లపల్లెలో సర్పంచ్ ఉమాపతిరెడ్డిని, నాగూరివాండ్లపల్లెలో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు జల్లా కృష్ణారెడ్డి కుటుంబసభ్యులను, కుక్కర్‌పేలి ఇటీవల గాయపడిన కార్యకర్త వినయ్ సతీమణి రమణమ్మను శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవులనాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్‌లు చెన్నకేశవరెడ్డి, ఉమాప్రభాకర్, రామాంజులురెడ్డి, ఎంపీటీసీలు అమానుల్లా, నవాజ్‌అలీ, నాయకులు చిన్నపురెడ్డి, రమణారెడ్డి, నిజాముద్దీన్, శివారెడ్డి, వెంకటరెడ్డి, రెడ్డికుమార్, షమీర్, జల్లామల్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లేక మామిడి రైతు విలవిల



మామిడి కాయలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె: ఆరుగాలం శ్రమించి పండించిన మామిడి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు విలవిల లాడుతున్నారని, రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మండలంలోని గున్నికుంట్ల గ్రామంలోని క్రిష్టారెడ్డి, నాగభూషన్‌రెడ్డి సాగు చేసిన మామిడి తోటను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్లెదుటే మామిడి కాయలు రాలుతుండడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. తూతపురి, నీలం రకాల కాయలను తోటలలోనే వదిలివేయడంతో నేల రాలిపోయాయయని, తీసిన కాయలకు ధర లేక రోడ్లపై పారవేయడం జరుగుతోందన్నారు. తూతపూరి మామిడికాయ ధర కిలోకు రూ.4 ఇవ్వకపోవడంతో వదిలి వెళ్తున్నారని, దీంతో కోతల కూలీలు, రవాణా ఖర్చులు మిగలడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. జూలై మొదటి వారం మొదలైనా వర్షాలు రాక బోర్లు అడుగంటుతున్నాయని, మామిడి చెట్లకు ట్యాంకర్ల ద్వార నీటిని రవాణా చేసుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డి హయంలో మామిడి రైతులకు మేలు జరిగిందని, 90 శాతం రాయితీతో రైతులకు డ్రిప్ ఇవ్వగలిగారన్నారు. కూటమి ప్రభుత్వంలో మామిడితోపాటు వరి, వేరుశనగ, టమోట, కర్బూజ దోస, తదితర పంటలు సాగు చేసిన రైతులు గిట్టుబాటు లేక వ్యవసాయాన్ని వదిలేస్తున్నారన్నారు. మామిడి కాయల లోడుతో ఫ్యాక్టరీల ముందు రోజుల తరబడి తిండి తిప్పలు లేక నిరీక్షిస్తున్నారన్నారు. త్వరలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా బంగారు పాళెంలో పర్యటించి మామిడి రైతుల కష్టాలను తెలుసుకోనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉదయ కుమార్‌రెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ భూషన్‌రెడ్డి, ఎంపిటీసీ శ్రీధర్‌రెడ్డి, అన్నారెడ్డి, పోలుసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి, వీవీ. రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిట్టిశివారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సిద్ధారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పర్వత, భూషన్, నాగిరెడ్డిబాషా, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ఎప్పటికీ మరువలేనివి



వైద్యులను సన్మానిస్తున్న నాయకులు

రైల్వేకోడూరు అర్బన్: క్లిష్ట పరిస్థితులలో పేదల ప్రాణాలు కాపాడే వైద్యుల సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సీహెచ్.రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వైద్యులది కూడా కీలక పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, రత్తయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఎంతో గొప్పది

గాలివీడు: ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తి ఎంతో గొప్పదని ఆయుష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మహేష్ నాయక్ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం స్థానిక రాయలసీమ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బంది, విద్యార్థులు వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు గుర్తింపు కార్డులు



గుర్తింపు కార్డులు ఇస్తున్న ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి

నందలూరు: మండలంలోని ఆటో డ్రైవర్లకు ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి మంగళవారం గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఆటోలకు నెంబర్లను కేటాయించడం జరిగిందని, డ్రైవర్లు గుర్తింపు కార్డులను తప్పక ధరించాలని, యూనిఫాం వేసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

బొప్పాయిలో తెగుళ్ల నివారణకు చర్యలు



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారిణి మల్లిక

ఓబులవారిపల్లె: బొప్పాయి పంట సాగు చేస్తున్న రైతులు తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారిణి మల్లిక తెలిపారు. గోవిందంపల్లి గ్రామ పొలాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. బొప్పాయి తోటలను ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. రసం పీల్చు పురుగులు ఆశించినందున నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కర్షక యాప్ ద్వారా రైతులు సాగు చేసిన పంటలు నమోదు చేసుకోవాలని కోరారు.

వరిలో యాజమాన్యం అవసరం

సిద్దవటం: రైతులు వరిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటించాలని ఏఓ రమేష్‌రెడ్డి తెలిపారు. టక్కోలు రైతు సేవా కేంద్రంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వరి నాట్లకు ముందు సెంటు విస్తీర్ణానికి 160 గ్రాముల చొప్పున కార్బోఫీరాన్ గుళికలు వేసుకుంటే రసం పీల్చు పురుగు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారించవచ్చున్నారు. వరినారు కొనలు తుంచి నాటడం, కాలిబాట తీసుకోవడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని వాడకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌లతో మందుల పిచికారీ సులభతరం

రైల్వేకోడూరు అర్బన్: రైతులు తమ పొలాలలో చీడపీడల నివారణకు మందలను డ్రోన్ ఉపయోగించి పిచికారీ చేయడం సులభతరమని ఏడీఏ సుబ్రహ్మణ్యం తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామంలో రైతులకు డ్రోన్ల ద్వారా వ్యవసాయంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరి, మండల వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల పంటల సందర్శన

గాలివీడు: మండలంలోని గోరాన్ చెరువు గ్రామం వద్ద ఏ గ్రేడ్ మోడల్ కూరగాయల పొలాలను డీపీఎం వెంకట మోహన్ మంగళవారం సందర్శించారు. గాలివీడు మండలం రైతు సేవా కేంద్రంలో ముందుగా అధికారులతో ఆయన సమీక్షించారు. టార్గెట్ సాధనపై మాట్లాడి దిశానిర్దేశం చేశారు. అనంతరం కూరగాయల పంట సందర్శించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రవీంద్ర గౌడ్, యశోద పాల్గొన్నారు.

సహదేవరెడ్డి సేవలు మరువలేనివి



సహదేవరెడ్డిని సన్మానిస్తున్న సుదర్శన్‌రెడ్డి

గాలివీడు: ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సహదేవరెడ్డి సేవలు మరువలేనివని జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అన్నారు. సహదేవరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి పాల్గొని శాలువతో మంగళవారం ఘనంగా సత్కరించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, తల్లిదండ్రులతో సమానంగా గురువుగా భావిస్తారన్నారు. సహదేవరెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో చాలా మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారిని సన్మార్గంలో నడిపించారాన్నరు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు పుస్తకాల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న సైపర్‌వైజర్ శ్రీవిద్య

సిద్దవటం: అంగన్వాడీ కార్యకర్తలకు పిపి-1, పిపి-2 పుస్తకాలను పంపిణీ చేశామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవిద్య తెలిపారు. మండలంలోని బంగారుపేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సెక్టార్ సమావేశం జరిగింది. సూపర్‌వైజర్ శ్రీవిద్య మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత, మేధోశక్తి, శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుందన్నారు. పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. లబ్ధిదారులకు సరకులు పంపిణీ చేసేటప్పుడు, ఆహారం పంపిణీ సమయంలో గుర్తించేందుకు పోషణ్ ట్రాక్టర్ ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చామన్నారు.

జ్వరాల నుంచి మనల్ని మనం కాపాడుకొందాం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రేఖ

రాయచోటి టౌన్: విష జ్వరాల నుంచి మనల్ని మనం కాపాడుకుందామని రాయచోటి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ సూచించారు. జాతీయ సేవా పథకం కేడెట్‌ల ఆధ్వర్యంలో మంగళవారం డెంగీ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల ద్వారా చికున్‌గన్యా, డెంగీ, మలేరియా, మెదడు వాపు జ్వరాలు వ్యాపించే సీజన్ ఇదేనన్నారు. సబ్ యూనిట్ అధికారి జయరామయ్య మాట్లాడుతూ ఇల్లు, మన పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారానికి ఒక రోజు తప్పని సరిగా డ్రైడే పాటించాలని చెప్పారు. మురుగునీటిపై దోమల లార్వాలను నశింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయక్, సలోమి, ప్రసన్నకుమార్, నాగనవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాసరాజు

రాయచోటి టౌన్: ప్లస్ టు పాఠశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని నోబెల్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు కోరారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజును ఆయన కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో సబ్జెక్టుల వారీగా సీనియార్టీ జాబితా ఇచ్చినా, అభ్యర్థులు సుముఖంగా లేని కారణంగా ఖాళీలు భర్తీ కాలేదన్నారు. ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీ క్రియేట్ చేసి జూలై 6వతేదీలోగా సప్లమెంటరీ బిల్లు పెట్టుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలను సమీకరించి ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా భర్తీ చేయాలని కోరారు.

దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా పాల్గొంటాం



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

రాజంపేట టౌన్: బీమా చట్టాల సవరణ బిల్లుపై కేంద్రం తీసుకుంటున్న చర్యలకు నిరసనగా ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా అందరూ పాల్గొనాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం రాజంపేట బ్రాంచ్ కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఆవరణలో బ్రాంచ్ అధ్యక్షుడు పి.సుభాష్‌చంద్రతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేయడం పాలసీదారులకు భారంగా ఉందన్నారు. ఖాళీగా ఉన్న 3, 4వ తరగతి ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై పనిభారం అధికమవుతోందన్నారు. పనిభారం పెరిగిన కారణంగా అనేక మంది ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కొత్త పెన్షన్ విధానానికి స్వస్తి పలికి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. రామచంద్ర, సుభాష్‌చంద్ర, చంద్రమోహన్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

జన సురక్షతో ఎన్నో ప్రయోజనాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

లక్కిరెడ్డిపల్లి: జన సురక్షతో బ్యాంకులో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు అన్నారు. స్థానిక వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో మంగళవారం జన సురక్ష పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జన సురక్ష పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. సీఎం ఎస్‌బీవైసీ ఎంజెజెబీవై, ఏపీవై వంటి విషయాలు తెలుసుకోవచ్చన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్‌లో లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. బిట్స్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్‌కుమార్ బడ్జెట్‌లో ప్లానింగ్ గురించి నామినీ విషయాలు డిజిటల్ ట్రాన్సాక్షన్ గురించి వివరించారు. లక్కిరెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ జన సురక్ష అకౌంట్ ఎలా చేయాలి, ఎలాంటి లబ్ది పొందాలనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పీఎంజేబీవై చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ సిబ్బంది

పెనగలూరు: మండలంలోని ఓబిలి పంచాయతీ జడవారిపల్లి గ్రామానికి చెందిన ఇనుగోలు ధనమ్మ మృతిచెందడంతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద రూ.2 లక్షల చెక్కు మంజూరైనట్లు కౌన్సిలర్ లక్ష్మయ్య తెలిపారు. గతంలో ధనమ్మ భర్త మృతిచెందడంతో పిల్లలు అనాథలుగా మిగిలారన్నారు. దీంతో బిజేవైఎం పథకం కింద దరఖాస్తు చేయగా సొమ్ము మంజూరైందన్నారు. ఇద్దరు పిల్లల చదువు కోసం రూ.2లక్షలు వినియోగించు కోవాలని ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ సాంసన్ జాన్ ఎఫ్ఐ మేనేజర్ వసుంధరదేవి తెలిపారు. చెక్కును మృతురాలి తండ్రి సుబ్బరాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, హార్థిక అక్షరాస్యత కేంద్ర సిబ్బంది హరిబాబు పాల్గొన్నారు.